# 'క్షణికం'

## గంటి రమాదేవి

"సాహెబ్ కోణా చాహన్తి?"

(అయ్యగార్కి ఏం కావాలి?) రాత్రి భోజనాలకు ఏర్పాట్లు చేస్తున్నాడు మహాదేవ్ మహాదేవ్ ఒరిస్సావాడు. ఏభయి ఏళ్ళుంటాయి. బ్రహ్మచారి. ఐ స్టర్ అడవులన్నీ తిరిగొచ్చాడు.

పాములని గురించి, వాటి అలవాట్లు, ఆహార నియమాలు బాగా తెలుసు. నా "స్నేక్ ఫారం"లో పని చెయ్యడానికి తీసుకువచ్చాను. విజయనగరంలో ఎవరిదగ్గరో పని చేసేవాడు. నేను "స్నేక్ ఫారం" నడుపుతున్నానని తెలుసుకుని పని అడిగాడు ఆ పాములతో బాటు నాకు కూడా సేవలు చేస్తూంటాడు.

"నంజిలియర్" గౌహతీనుండి షిల్లాంగ్ వెళ్ళే దారిలో వుంది. నేను ఆర్మీలో ఉండగా ఈస్టరన్ కమాండ్ క్రింద పనిచేస్తున్నప్పుడు ఈ ప్రదేశాలన్నీ తిరిగాను. మేఘాలను చుంబించే కొండలు ఏల్లకాలము చల్లగా మబ్బులు, హోరుమని ధ్వని చేస్తూ పడే చిన్నచిన్న జలపాతాలు, ఏ విధమైన సంరక్షణా లేకుండా పూచే రకరకాల గులాబీలు, ఎప్పుడూ పచ్చగా పచ్చికబయళ్లూ గమిడి గేదెలంత ఆవులు, చిక్కటి పాలు నాకెంతోనచ్చాయి ఆర్మీ ఇన్‌ఫేంటరీ యూనిట్లో వుండే వాడిని. డిశ్చార్జి అయిన తర్వాత ప్రభుత్వం ఇచ్చిన భూమిలో "నంజలియర్" సమీపంలో అనాస తోట వేశాను. కొంతమేర వైర్‌ఫెన్సింగు వేసి లోపల గాజు తొట్టెలలో పాములను పెంచుతూ ఉంటాను. ఇన్‌ఫేంటరీ వాడిని గాబట్టి షూటింగుకు అడవులలోకి వెళుతూ వుంటాను.

పదిహేనేళ్ళ తర్వాత డిశ్చార్జి చేశారు ఆర్మీ నుంచి. పెళ్ళి చేసుకోలేదు గౌహతీలో రష్యన్ సహకారంతో ఏర్పడ్డ అనాసపళ్ళ రసం తయారు చేసే ఫ్యాక్టరీలో పర్సనల్ మేనేజరుగా పని చెయ్యడానికి ఆహ్వానించారు. "స్నేక్ ఫారంలో" నిమగ్నమయితే నాకు ప్రపంచం తెలియదు వారానికి ఒకసారి గౌహతీ వెళ్ళి కావలసిన సరుకులు తెచ్చుకుంటూ వుంటాను. నాతోపాటే రిటైరైన పాత స్నేహితులను నెలకో రెండు నెలలుకో కలుస్తూ వుంటాను. చదరంగం అంటే నాకు ప్రాణం. ఒక్క మేజర్ సప్తపది తప్ప ఎవరూ చదరంగంలో నాతో నిలవలేరు.

విజయనగరం నుండి వెంకట్రాజు వచ్చాడు. నాతో పాటే కాలేజి చదువు పూర్తిచేశాడు. నేను ఆర్మీలో చేరాక వాడు పై చదువులకు వైజాగ్ వెళ్ళి ఎమ్.కామ్ పూర్తిచేశాడు. ఏదో వ్యాపారంలో బాగానే సంపాదిస్తున్నాడని తెలిసింది. విజయనగరం వెళ్ళినప్పుడు అయిదు పది నిమిషాలకన్న ఎక్కువ మాట్లాడే టైము వుండేది కాదు వాడికి ఈ మధ్య వ్యాపారం విజయనగరం నుండి కర్నూలుకు మార్చాడని తెలిసింది. క్రిందటి సారి వెళ్ళినప్పుడు విజయనగరంలో లేడు

మధ్యాహ్నం మూడు గంటలవుతుంది నా "ఫారం"కి (తోట)వాడు చేరుకునేసరికి. గౌహాతీ రైల్వే స్టేషనులో దిగి అక్కడినుండి సరాసరి టాక్సీలో వచ్చేశాడు మనిషి బాగా చిక్కాడు. నల్లబడ్డాడు. ప్రయాణపు అలసటేమో అనుకున్నాను.

"ఏరా రాజూ! వస్తున్నావని రాస్తే స్టేషనుకు వచ్చేవాడిని కదూ....ఏమిటి వ్యాపారంపనా! అపరాల వ్యాపారం మానేసి అనాస వ్యాపారం మొదలుపెట్టావా?" అడిగాను.

కొండదారి మీదనుంచి టాక్సీ వెళ్ళిపోతూంటే చూస్తూ నిలబడ్డాడు. ఎక్కడా ఖాళీ లేకుండా పరిచివున్న అనాస మొక్కలు, ఒక్కో చెట్టుకు ఎర్రగా పక్వానికి వస్తూవున్న చిన్న పనసకాయంత అనాసపళ్ళు, క్రింద లారీలలోకి ఎత్తిస్తూన్న పళ్ళగుట్టలు చూస్తున్నాడు.

"ఈ దారి గౌహాతీ వెడుతుందికదూ?" అడిగాడు వెంకట్రాజు

"ఆఁ! నువ్వు వచ్చిన దారే"

"ఇక్కడ ఎన్.సి సి డైరెక్టరేటు వుందా?"

"వ్యాపారం చేసుకునేవాడికి ఎన్. సి. సి. ఎందుకోయ్! అలా నిలబడిపోయి ఏం మాట్లాడతాం! లోపలకురా...రే! మహాదేవ్..." అని మహాదేవ్‌ని పిలిచాను

మహాదేవ్ చేసిన టీ త్రాగి బడలికగా కుర్చీలో కూర్చున్నాడు రాజు.

సాయంత్రం డిన్నరు తొందరగా పూర్తి చెయ్యాలి రాత్రి పది పదకొండుమధ్య 'స్నేక్ ఫాం'లో పని. పాములు పగలంతా నిద్దరపోయి రాత్రి మేలుకుంటాయి భయంకరమైన నోళ్ళు తెరిచి, వేసిన ఆహారాన్ని ఆవురావురని తింటాయి. పగలంతా స్తబ్ధుగావున్న 'స్నేక్ ఫాం' రాత్రి రకరకాల పాముల చప్పుళ్ళతో చిన్ని పాముల 'తిరణాల'లా వుంటాయి. బంధించబడిన అద్దాల తలుపులలోంచి, సన్నని వలలోనుంచి బయటపడాలని ప్రయత్నిస్తుంటాయి.

మహాదేవ్ రాత్రి భోజనానికి ఏర్పాట్లు చేస్తున్నాడు

"సే కోణో ఓమిసో బ నిరామిసో" అడిగాడు.

శాఖాహారమా, మాంసాహారమా అని భావం.

"గౌరమ్ ఖాద్యా" హాట్ డ్రింక్సు కావాలా? అని అడుగుతున్నాడు.

ఆర్మీలో వున్నప్పుడు ప్రతీరోజూ పుచ్చుకునే వాడివి. డిశ్చార్జీ అయిన తర్వాత ఎవరైనా పాత స్నేహితులు వస్తేనే మద్యం పుచ్చుకుంటాను.

**షాక్ తిన్నవాడిలా ఆగిపోయాను వెంకట్రాజు చెప్పిన మాటవిని పెంచుకున్న కొండచిలువతో చిన్నచిన్న జంతువులను చంపించి పగతీర్చుకున్న సంఘటనలు లేకపోలేదు. "మరి నిన్ను పట్టుకుంటే"—జవాబు లేదు.**

వెంకట్రాజు ఇప్పుడున్న పరిస్థితిలో కొంచెం పడితే మంచిదనిపించింది.

*　　*　　*

భోజనాలకు కూర్చున్నప్పుడు కూడా వెంకట్రాజు పరధ్యానంగానే వున్నాడు. బయట పూర్తిగా చీకటి ఆవరించింది. చిరుగాలిలోనుంచి కత్తిలా చలి శరీరాన్ని కోస్తోంది. ఎత్తైన ప్రదేశంలో ఇల్లుమరి!

నెలనెలా కోటాలో దొరికే 'రమ్' పెట్టించాను. టేబులుమీద జీడిపప్పు, పానీర్‌తో చేసిన బజ్జీలు.

రెండు గ్లాసులు తాగేసిన తర్వాత, ముఖంలో చేతులు పెట్టుకుని ఏడవడం మొదలుపెట్టాడు వెంకట్రాజు.

తాగుతున్న గ్లాసు క్రింద పెట్టాను. ఆశ్చర్యంగా కుతూహలంగా చూస్తూ వుండిపోయాను. మహాదేవ్ సీసాలు గ్లాసులు తీసివేశాడు. రెండు గ్లాసులకన్నా (పెగ్స్)కన్నా ఎక్కువ ఇవ్వవద్దని మహాదేవ్‌కి నా ఆర్డర్స్.

"వెంకట్రాజూ! ఏమైంది? ఎందుకు బాధపడుతున్నావ్?" అడిగాను ఆదుర్దాగా.


వెంకట్రాజు తమాయించుకున్నాడు. తర్వాత చెప్పడం ప్రారంభించాడు.

*　　*　　*

"ఎమ్.కామ్. అయినతర్వాత, ఉద్యోగం చేయాలా, వ్యాపారంచేయాలా అని తర్కించుకుంటుండగా, మా ఇంటికి ఒకరోజు "మందస్మిత" తండ్రిగారు వచ్చారు. మందస్మిత ఎవరని కదూ నీ అనుమానం. మందస్మిత నా భార్య.

"ఎలాగూ సిద్ధాంతరీత్యా వ్యాపార శాస్త్రం చదివావుకదా. ఏ ఎకౌంటెంటుగానో, లెక్చరర్‌గానో చేరి ఆ సిద్ధాంతాలను మర్చిపోవడమో, పిల్లలకు నూరిపోయడమో చేసేబదులు, నా వ్యాపారంలో వాటా ఇస్తాను, చదివిన చదువును సద్వినియోగం చేసుకో" అన్నారు. ఆయన ఇచ్చేవాటా నాకు కట్నం అన్నమాట. మా వాళ్ళలో ఆయనంత ధనవంతుడు లేడు. నాఅంత చదువు చదివిన వాడూ లేడు. వ్యాపారంలో వాటా బాగానేవుంది. ఇంతవాటా ఇస్తున్నాడంటే అమ్మాయి అనాకారేమో, లేదా ఏలోపమైనా వుండివుంటుందా అన్న అనుమానం కలిగింది.

"మందస్మిత"ను చూడగానే నా అనుమానం పటా పంచలయింది. వ్యాపారంలో వాటాలేకున్నా నన్నేకొంత కట్నంగా ఇమ్మన్నా నేను సిద్ధపడేవాడినేమో! అద్భుతమైన అందం మందస్మితది. తెల్లగా, సన్నగా లేడికళ్ళతో చూసిన ఆ చూపు అదే పెళ్ళిచూపులలో నేనెన్నడూ మర్చిపోలేదు.



పెళ్ళికి నీకూ ఆహ్వానం పంపాను. నీ ఆర్మీ అడ్రసు ఏ.పి.వో 56 అని చెప్పావు. నీకు అందిందో లేదో నాకు తెలియదు. పెళ్ళి చాలా వైభవంగా జరిగింది. పెళ్ళి ఒక లాటరీ లాంటిది అని ఎవరో అన్నారు. అదేకనుక నిజమయితే నాకు ఫస్టుప్రైజు వచ్చింది అని సంబరపడ్డాను. పెళ్ళి అయిన తర్వాతో అవకముందో ఏదో అసంతృప్తిని మొత్తానికి అందరూ, కారణం ఏదైనా సరే అనుభవిస్తారు. పైకిచెప్పినా చెప్పకపోయినా" కొంచెం ఆగి మళ్ళీ చెప్పడం సాగించాడు వెంకట్రాజు.

"వ్యాపారంలో పడిపోవడంతో మందస్మితను ఇదికరకటిలా చూడలేకపోయాను. కర్నూలులో ఒక బ్రాంచి తెరచి నన్ను అక్కడ చూసుకోమన్నారు మా మామగారు

ఉన్నవూరు వదిలేసినతర్వాత, కర్నూలులో వుండలేకపోయింది మందస్మిత.

అప్పుడే పరిచయమయ్యాడు ఆ దుర్మార్గుడు. సైన్యంలో పెద్దఆఫీసరు. నాకున్న వ్యాపార అవసరాలదృష్ట్యా పెద్దపెద్ద వాళ్ళతో నేను సోషల్‌గా వుండాలి కదా! వాడు మేజరు అనుకుంటా! ఒకటి రెండుసార్లు ఇంటికి ఆహ్వానించా. చాలా జాలీగా కనిపించేవాడు. డల్‌గా వుండే "మందస్మిత"ను ఏవో జోక్సు చెప్పి నవ్వించేవాడు. మానసికంగా అంత ఉత్సాహంగా లేని "మందస్మిత" కొంచెం జీవితంపట్ల ఉత్సాహం చూపిస్తూండడంతో తరచు రమ్మని ఆహ్వానించేవాడిని ఆ మేజర్‌ని. కాని అప్పుడు నేననుకోలేదు ఆ మేజర్ తుపాకి లేకుండా కాల్చగలడని, కత్తి లేకుండా గుండె చీల్చగలడని!

"మిస్టర్ రాజూ. ఉయ్ ఆర్ గోయింగ్ ఆన్ పిక్ నిక్ అని ఒకరోజు. అలంపురం గుడికి వెళు తున్నామని ఒకరోజూ మహబూబ్ నగర్ దగ్గర "పిల్లలమర్రి"కి వెళుతున్నామని ఒకరోజు ఇలా మందస్మితను వెంటేసుకు వెళ్ళేవాడు. వ్యాపారంలో డబ్బు సంపాదించడం తప్ప, జీవించడం మర్చిపోయాను నేను. నాకు నిజం తెలిసేసరికి వ్యవహారం చాలా దూరం వెళ్ళిపోయింది. "మంద స్మిత" అందం ఇప్పుడు నాది కాదు

వ్యాపారం మానేసి ఇంటిదగ్గరే వుండిపోయే వాడిని. అయినా మేజర్ రాకపోకలు ఆగలేదు నేనున్నానని ధ్యా స కూ డా లేకపోయింది ఇద్దరికీ. ఆ మేజర్ శారీరకంగా నాకన్నా బల వంతుడు. నాకన్నా ఎంతో అందంగావుంటాడు. వ్యాపారంలో వచ్చే వడుదుడుకులతో ముదిమి నన్ను తొందరగా ఆవరించింది. జుట్టు పలచ బడింది, పండింది. మేజర్ ముందు నేను రాజు ముందు సౌకరులా వుంటాను. ఒకరోజు మంద స్మితను అడిగాను తన ప్రవర్తనను మార్చు కోమని.

"నీ రూపును నువ్వు మార్చుకోగలవా! నాలాంటి అందగత్తె నీలాంటి గొంగళి పురుగును పెళ్ళాడటమే నేరం! లోకంలో ఇంత ఆనందం, అందం వుందని థ్రిల్ వుందని ఈ కర్నూలు వచ్చాకే నాకు తెలిసింది"

"లోకంలో మోసంవుందని ఈ థ్రిల్ కొన్నాళ్ళే నని, ఈ గాలిమేడలు కూలిపోకుండా శాశ్వతంగా వుండవని తెల్సుకోడానికి ఇంకోవూరెళ్ళు!" అన్నాను కోపంగా.

"హుం...ఎలాగూ ఇంకోవూరెళుతున్నాను" మందస్మిత అంది. నాది ఏమీ చేయలేని నిస్స హాయస్థితి! ఎవరికీ చెప్పుకునేదికాదు!

ఈ సంభాషణ జరిగిన మర్నాడే మందస్మిత వెళ్ళిపోయింది.

ఆ మేజర్ తో వెళ్ళిపోయిందని వేరే చెప్పక్కర్లేదు. తీరని వ్యధతో, అవమానంతో క్షోభతో కుమిలిపోతున్న నాకు, మా బ్రాంచీ సరుకుతోసహా తగలపడిపోయిందని వార్త. అయితే అందులో పనివాళ్ళే సామానంతా దోచుకుని, ఆచూకీ తెలియకుండా వుండాలని నిప్పుపెట్టారుట. భగ్గున మండే నా గుండెలు చేతపట్టుకుని నీ దగ్గరకు వచ్చాను. వాడు ఇక్కడే వున్నట్టు తెలిసింది. వాడిని చంపాలి. శారీరకంగా వాడితో తూగలేను ఆర్థికంగాచితికిపోయాను. వాడినినాశనంచెయ్యాలి

వెంకట్రాజు చెప్పడం పూర్తిచేశాడు. వెంక ట్రాజు ఆవేశం చూస్తూంటే ఏదో అఘాయిత్యం చేసేటట్టున్నాడు. అయితే ఆ మేజర్ ఎవరు? మందస్మితను తనతో తీసుకుపోయాడా?

"ఆ మేజర్ పేరు ఏమిటి? ఎడ్రసువుందా?" అడిగాను వెంకట్రాజును డైరీలోనుంచి ఒక కాగితం చింపి ఇచ్చాడు.

"మేజర్ సత్పది (ఐ ఎన్ ఎఫ్)

ఎన్.సి.సి. డైరెక్టరేట్.

గౌహతీ.

సత్పది...నా చదరంగం మేట్.

మేజర్ సత్పది ఇనఫేంట్రీలో నాకు జూనియర్...వాడు ఇంతటివాడా? వెంకట్రాజుకు ద్రోహంచేసిన సత్పదీ నాకు తెలిసిన సత్పదీ ఒకరేనా!

గోడకు వేలాడుతున్న ఫొటో ఒకటి తీసుకు వచ్చాను. సికింద్రాబాదులో ఏర్ఫోర్సు స్కూల్లో కంబైన్డ్ ట్రెయినింగు వెళ్ళినప్పుడు తీసినది దానిలో సత్పది కూడా వున్నాడు ఆ ఫొటో వెంకట్రాజుకిచ్చాను. వెంటనే గుర్తుపట్టాడు.

"వీడే" గట్టిగా అరిచాడు ఫొటోలో సత్పది కేసి వేలితో పొడుస్తూ ఎర్రబడ్డ అతనికళ్ళనూ, బిగిసిన పిడికిళ్ళనుచూసి. వెంకట్రాజులోని ఆవేశాన్ని అర్థంచేసుకున్నాను.

అయితే మందస్మిత సత్పదితోవుందా? టెలిఫోను డైరెక్టరీ తీశాను. మేజర్ సత్పది 86113 డయల్ చేశాను.

"హల్లో! మేజర్ సత్పది హియర్" అవతలి నుంచి సమాధానం వినిపించి పెట్టేశాను.

మళ్ళీ పదినిమిషాలతర్వాత మళ్ళీ చేశాను... మళ్ళీ సత్పదే.

నాలుగోసారి ఆడగొంతుకవినబడింది. రిసీవరు వెంకట్రాజుకిచ్చాను.

"అదే" అని గట్టిగా అరిచి పెద్ద చప్పుడు చేస్తూ టెలిఫోను పెట్టేశాడు.

* * *

అనాస పళ్ళు శుభ్రంగా తొక్కలు తీసి



## లిస్టు

విదేశీ మిత్రుడు జాన్సన్ తో మాట్లాడు తున్నాడు విఠల్ రావు.

వాళ్ళబ్బాయి అప్పుడే రేడియో ట్యూన్ చేశాడు.

విజయనగర్ నుంచి విజయ, భాను; నెల్లిమర్ల నుంచి నాగేష్, గౌరి, రమణ; కమారునుంచి రంగారావు, చంటిబాబు, చిట్టిబాబు...పాటకి ముందు పేర్లు చదువు తున్నారు వివిధ్ భారతివారు

"ఏమిటా లిస్టు?" అడిగాడు విదేశీయుడు జాన్సన్.

"మా దేశంలో పనీపాటా లేనివాళ్ళ పేర్లు" చెప్పాడు విఠల్ రావు.

—కె. నాగేశ్వరరావు (శివరాం)

ఏపాము ? —ఎ. వి. ఎమ్.





**భా**

బాగా బలిసిన కుక్క ఒకటి తూర్పు జర్మనీ నుంచి పశ్చిమ జర్మనీకి వచ్చింది.

"అక్కడ తిండి బాగాదొరుకుతుందా?" అడిగింది బక్క చిక్కిన పశ్చిమ జర్మనీ కుక్క.

"తిండికేం లోటులేదు, పుష్కలంగా దొరుకుతుంది" అంది తూర్పు జర్మనీ కుక్క.

"అయితే ఈ నరకంలోకి ఎందుకు వచ్చావు?" అడిగింది పశ్చిమ జర్మనీ కుక్క.

"అక్కడ కమ్యూనిస్టులు మొరగ నీయరు. కాసేపు మొరిగి పోదామని ఇటొచ్చా..."

—పి. ఆర్. బద్దిగం (కరీంనగర్)

చక్రాలలా తరిగి మాముందు పెట్టాడు మహాదేవ్. భోజనాలు పూర్తయిన తర్వాత సగం పండు తింటాను రోజూ. అనాలోచితంగా తింటున్నాను. వెంకట్రాజు సమస్య ఎలా పరిష్కరించాలి? అసలు వెంకట్రాజుకు ఏం కావాలి? మేజర్‌పై తన పగా! మందస్మిత తన దగ్గరకు రావడమా!

వెంకట్రాజు అమాయకమైన ముఖం చూచి, నాకు మేజర్‌పైన విపరీతమైన కోపం వచ్చింది. అప్పుడే నిశ్చయించుకున్నాను సత్‌పదికి గుణపాఠం నేర్పాలని!

* * *

పవర్‌ఫుల్ బేట్రీలైటు పట్టుకుని మహాదేవ్ ముందు నడుస్తున్నాడు. అంతా చిక్కటి చీకటి. గమ్ బూట్సు తొడుకున్నాను. చేతికి గ్లౌవ్స్ వెంకట్రాజు కూడా మాతో వున్నాడు. నా చేతిలో మరో బ్యాట్రీలైటు వుంది. మహాదేవ్ ఒక చేత్తో గంప పుచ్చుకున్నాడు, దాంట్లో గ్రుడ్లు, కొన్ని కప్పలు...పాములకు ఆహారం.

గేటు తాళం తీసి ముందుకు నడిచాము. అంతా వైర్‌మెష్, చేసిన ఫెన్సింగు. కుతూహలంగా చూస్తున్నాడు వెంకట్రాజు. ఎకరం స్థలంలో పాముల పెట్టెలు. చిన్నవి పెద్దవి. బాగా వెనక్కి కొండ చిలువలు. ఈ రోజు వాటికి ఆహారం వెయ్యడం లేదు.

లైటు వెలుతురు పడగానే, ఎర్రటి నోళ్ళు తెరచి చూస్తున్నాయి పాములు.

"పాములలో పదిహేడు వందల రకాలున్నాయి రెండు మూడు అంగుళాల పొడవు నుంచి ముప్పైఅడుగుల పాములవరకూ వున్నాయి మూడు వందల పౌన్లు తూగే కొండచిలువలు బ్రహ్మాండమైనవి. ఒకో కొండచిలువ వందవరకు గ్రుడ్లు పెడుతుంది. అయితే అన్నీ పొదగబడవు చాలా జంతువులు పాముల్ని తింటాయి. నెమళ్ళు, కోళ్ళు, ఆ దారికి మామూలు పందులు కూడా.

అసలు పాములకు నాలుగు కాళ్ళు వుండేవట పూర్వం. అవసరంలేక అవి శిధిలమైపోయాయట. కింగ్ కోబ్రా అని వుంది. నాగరాజు ప్రపంచంలో అతి ప్రమాదకరమైనది భయంకరమైనది. దాని ఆహారం పాములే.

"పాములను తప్ప తినదా?" వెంకట్రాజు అడిగాడు.

"అడవులలో వుంటే పాముల్నే తింటుంది ఇక్కడ వాటికి వేరే అలవాటు చేసేం" అన్నాను.

మహాదేవ్ నాకు సైగ చేశాడు. ఒక గాజు తొట్టెలో ఒక పాము కదలకుండా పడివుంది పరీక్షగా చూశాను.

"అది నిద్రపోతోంది...మళ్లీ వచ్చేటప్పుడు లేవచ్చులే..." ఒరియాలో అన్నాను మహాదేవతో.

"కళ్ళతో శుభ్రంగా మనకేసి చూస్తోందికదా.. నిద్రపోతుంది అంటావేమిటి?" వెంకట్రాజు అడిగాడు.

"అవును అది గాఢనిద్రపోతోంది. మెలకువగా వున్నా, నిద్రపోతున్నా కళ్ళుతెరచుకునేవుంటాయి వాటికి. ఎందుకంటే వాటికి కనురెప్పలు వుండవు"

కోడిగ్రుడ్లు...కప్పలు జాగ్రత్తగా తొట్టెల లోకి వేస్తున్నాడు మహాదేవ్.

"ఇదిగో ఇక్కడవున్నాయి కొండచిలువలు... మొత్తం నాలుగు...ఇవతలిది చిన్నది. దీనిని మనం మచ్చిక చేసుకోవచ్చు...వూళ్ళలోకి పాములవాళ్ళు పట్టుకొచ్చేవి ఇవే...

చుట్టచుట్టుకుని పడుకునివున్నాయి కొండ చిలువలు. వంటిమీద వింత రంగులలో మచ్చలు. తాటి దుంగలను చుట్టచుట్టినట్టున్నాయి. నాలుగంగుళాలు ఎఱ్ఱటి నాలుక బయటపెట్టి భయంకరంగా కూశాయి మహాదేవ్ చూడగానే,

"నిన్ననే ఒకగొఱ్ఱను వేశాం బతికున్నదాన్నే. ఒక గంటలో పూర్తిగా మింగేసింది. విచిత్ర మేమిటంటే దానికి వంకరతిరిగి అరడుగుపైన కొమ్ములున్నాయి. మేము తిరిగి గంటలో వచ్చే సరికి ఏమీ మిగలలేదు. పూర్వం, ఒకజూలో పధ్నాలుగు అడుగుల కొండచిలువ నాలుగు గొఱ్ఱపిల్లలను స్వాహా చేసిందిట. ఆ ఆహారం దానికి పదిరోజులకు మాత్రం చాలిందిట. ఇంకొక చోట తొంభై మూడు పౌన్లున్న మేకను ఫలహారం చేసిందిట ఇంకో కొండచిలువ. మరోటి ముప్పై ఒక్క పౌన్లున్న మేకనుతిని, తర్వాత నలభై మూడు పౌన్లున్న ఒక జింకను ఒకేరోజు భోం

**రేటు** -రామకృష్ణ



చేసిందిట నూటముప్ఫైపౌన్లున్న మనిషిని, బూటు కోటుతోసహా ఇది సునాయాసంగా మింగేయ గలదు ఇది ఎముకలు విరిగేలాచేసి తర్వాత మింగేస్తుంది. దీనికున్న బలం అపారం"

"అదిగో ఆ అవతల ప్రత్యేకంగా వుంచిన సెల్‌లో వున్నాయి అతి ప్రమాదకరమైనవి భయంకరమైనవి పాములు. వెడదాంరా" అన్నాను.

నడూస్తూంటే రాలిన ఆకులు చప్పుడు చేస్తున్నాయి. అప్పుడప్పుడు క్రింద చూసుకుంటున్నాడు బ్యాట్రీవేసి. రజ్జుసర్పభ్రాంతి" అంటే ఇదేనేమో !

"పాములలో రెండురకాలు విషనాగులు. విషంలేనివి. అమెరికా పైలట్ పాము అని ముందు వెళుతూ "రేటిల్" పాముకు వచ్చే ప్రమాదం గురించి ముందే తెలియజేస్తుందట. అంటే గొప్ప నాయకులు ఎవరేనా వెళుతుంటే ముందే హారన్ వేసుకుంటూ పోతూవుంటుందే కారు అలాగన్న మాట.

"కోరల్ పాము" "క్రేప్" పాముల విషం ప్రాణాంతకాలు.

"కోబ్రా" అంటే మన నాగుపాము ఈజిప్టులో చాలా చిన్నదిగా వుంటుంది. అయితే తక్కువ విషపూరితంకాదు"

ఇలా చెప్తూ నేను మహాదేవ్ వెనకాలే నడుస్తున్నాను. మంత్రముగ్ధునిలా వింటూన్నాడు, వెంకట్రాజు.

"ఆ కొండచిలువతో సత్‌పదినీ, స్మితని క్రష్ చేయించాలి"

షాక్ తిన్నవాడిలా ఆగిపోయాను వెంకట్రాజు చెప్పిన మాటవిని. పెంచుకున్న కొండచిలువతో చిన్నచిన్న జంతువులను చంపించి పగతీర్చుకున్న సంఘటనలు లేకపోలేదు. "మరి నిన్ను పట్టుకుంటే..." మాటకు జవాబు చెప్పలేదు వెంకట్రాజు.

"ఇక్కడ రెండురకాల నాగుపాములున్నాయి. ఇంతవరకు మనం చూచినవి, కట్లపాము, తాడేలుపాము పసిరికపాము, జెర్రిగొడ్డు ..నీటిలో తేలుతూ కట్టలుగా పాకుతున్నాయే అవి నీటి పాములు

"ఇదిగోచూడు...ఈ పెద్దపెట్టెలో నాలుగు రకాల త్రాచులున్నాయి. మధ్యలో ఇనుపవల. ఈ ప్రక్కన నల్లగా మెరుస్తున్నది నల్లత్రాచు"

మనిషి అలికిడి వినగానే నాలుగు పాములు బుస్సున లేచాయి.

"అటుప్రక్క గోధుమత్రాచు...పడగలపై కళ్ళజోడు ఆకారం చూశావా" నాగుపాములలో పది రకాలున్నాయి ఆరు అడుగుల ప్రాకే మృత్యుదేవత ఇది"

మహాదేవ్ మాతో తెచ్చిన కప్పలు, గ్రుడ్లు జాగ్రత్తగా కేజ్‌లోకి వదిలాడు అటుప్రక్క కేజ్ "కింగ్ కోబ్రాది"

"కింగ్ కోబ్రాను పట్టుకోవడం కష్టం పట్టుకున్నా అది మనం పెట్టే ఆహారం తినదు చచ్చిన ఎర అసలు ముట్టదు అందుకే ఆ నీటి



## పాలు

"మీ ఇంట్లో ఎప్పుడుపడితే అప్పుడు పాలు దొరుకుతాయి. మీ వారేం చేస్తారు పిన్నిగారూ?" అడిగింది అపర్ణ.

"స్కూలుకి హెడ్‌మాస్టర్‌లెండి" చెప్పింది పిన్నిగారు

—ఓ. రాజేశ్వరి (ఏలూరు)

పాములను పెంచుతుంటా రెండు రోజులకోసారి ఒకొక్క పెద్దపాముని వదులుతూవుంటా"

పన్నెండడుగుల పొడవుతో నిగనిగ మెరుస్తూ "నాగరాజు" భయంకరమైన తన నోరుతెరిచింది విపరీతవేగంతో, తన తల విసిరింది.

"విషం రక్తంలోకి ఎక్కితేనే ప్రమాదం. జీర్ణాశయంలోకి వెళితే జీర్ణమైపోతుంది. అయితే నోటిలోగాని కడుపులోగాని ఏ విధమైన పుళ్ళు వుండకూడదు... మూడు రోజులక్రిందే మహదేవ్ ఈ నాగరాజు విషం పిండాడు. కింగ్ కోబ్రా విషం పరిమాణం, మామూలు నాగుపాము పరిమాణంకన్నా చాలా ఎక్కువ. అయితే నాగుపాము విషం చాలా పవర్‌ఫుల్...కొన్ని విషాలు నరాల మీద పనిచేసి చంపుతవి కొన్ని రక్తప్రసరణ మీద పనిచేసి చంపుతాయ్..."


మహాదేవ్ నీటిపామును చుట్టచుట్టికింగ్‌కోబ్రాకు వెయ్యబోయాడు. అతను వెయ్యకుండా చేతితో కొట్టాను. తప్పించుకుని చీకటిలో, ఆకులలోకి పారిపోయింది ఆ పాము.

"సపో...సపో..." (పాము...పాము...) అరిచాడు మహాదేవ్. నేను పామును ఎందుకు వెయ్యనివ్వలేదో అర్థంకాక చూస్తున్నాడు మహాదేవ్. మహాదేవ్‌తో చెప్పాను నేను.

"కచో కోబాటాకు భొల్లుకిరి బొంద్ కొరో.
ఏబోం బడిరా కొబాటాకా బి బోంద్‌కొరో.
ఏబోం చాంబికు పెడిర్ రాభొకి,
పెడికు లత్తో మరో ఏబోం సె పెడిరో
చాబి మొత్తె దియో !"

స్నేక్ ఫాం తలుపులు వేసి, లాగి చూసి, ఆ తాళం నా టేబిల్ డ్రాయరులోవేసి, డ్రాయరుకు తాళంవేసి అది నాకు ఇచ్చాడు మహాదేవ్ నేను చెప్పినట్టుగా.

**తేలాలి!** ఏ.వి.ఎమ్.





### బాగా చదువు

"ఒరేయ్ నానీ! నువు కూడా పెద్దయ్యాక బాగా చదివి నెహ్రూగారిలా మంచి పేరు తెచ్చుకోవాలిరా?" అన్నాడు వెంకట్రావు.

"మరైతే నన్ను ఇంగ్లండ్ ఎప్పుడు పంపిస్తావు?" అడిగాడు నాని తక్కున.

–పి. సురేష్ (ధవళేశ్వరం)

నా మెదడులో ఆలోచనలు తిరుగుతున్నాయి. కింగ్ కోబ్రా చనిపోయిన ఎర తినదు. బ్రతికున్న దాన్నే తింటుంది. కింగ్ కోబ్రా!

* * *

మర్నాడు సత్‌పదికి ఫోనుచేసాను. చదరంగం ఆడటానికి రమ్మని. సాయంత్రం డిన్నర్ అయిన తర్వాత కూర్చుని రాత్రంతా ఆడుకోవచ్చునని. సత్‌పది ఆ రోజు రాలేనన్నాడు

"ఈరోజు ఎక్కడికేనా వెడుతున్నావా?" అడిగాను నేను.

"వెడుతున్నావా కాదు...వెడుతున్నారా" అని అడిగి.

"ఐసీ...ఫేమిలీతో అన్నమాట...నీకు పెళ్ళి అయిందని నాకు తెలీదే!

ఫోనులో సత్‌పది నవ్వు వినబడింది.

"ఆంధ్రాలో నాకు ఒక త్రై తగిలిందిలే...సో టుమారో..." ఫోను పెట్టేశాడు. "ఒక త్రై... మందస్మితా... ఇదా నీ గౌరవం...!"

* * *

అనాసపళ్ళు ప్యాక్ చేసే ఒక కార్డుబోర్డు బాక్సు తీసుకున్నాను పళ్ళు పడిపోకుండా మందమైనఅట్ట. చేతులు దూరేటంత కంతలు రెండు చేశాను. ఉల్లిపొర కాగితాలు రెండుపొరలు ఆ కంతలు కనబడకుండా జిగురుతో అంటించాను. గ్లవ్స్ తొడుక్కుని "స్నేక్ ఫాం" లోకి నడిచాను.

మహాదేవ్ పాము విషాన్ని సీసాలలో నింపి ప్యాక్ చేస్తున్నాడు. బంగారంకంటే విలువైనదీ విషం...నాతోపాటే వచ్చాడు మహాదేవ్.

పగలు పాములన్ని నిద్రపోతున్నాయి. నిద్రపోతున్న కింగ్ కోబ్రాను వడుపుగా పట్టుకుని ప్యాకింగ్ కేసులో వేశాను. చేసిన కంతలోనుంచి పాము బయటకు రాకుండా లోపల అట్టముక్కలు లూజ్‌గా అతికించాను. వార్డ్‌రోబ్ ప్రక్కగా టేబుల్‌పైన పెట్టించాను. ప్రక్కన ఫ్రిజిడైర్‌లో ఇంకా పంపించని విషం సీసాలు

వెంకట్రాజుకు నా ప్లాను చెప్పాను.

* * *

రాత్రి ఏడయింది. కారులోంచి సత్‌పది దిగాడు. వెంకట్రాజు లోపలికి వెళ్ళిపోయాడు. సత్‌పది ఒక్కడే వచ్చాడు.

మహాదేవ్ డ్రింక్సు సెర్వ్ చేశాడు. సత్‌పది త్రాగుతున్నాడు. తన లిమిట్స్ తనకు తెలుసు. నేనే ఎక్కువ త్రాగినట్టుగా భ్రమ కలిగించాను.

"లెటస్ ప్లే చెస్...నౌ" సత్‌పది అన్నాడు.

"సత్‌పదీ నువ్వు ఇన్‌ఫేంటరీలో వున్నావు నేను వుండేవాడిని. నేను రెండు యుద్ధాలలో పాల్గొన్నాను. నువ్వు కూడా...ఎన్నో మెడల్సు సంపాదించాము..." హేంగరుకు తగిలించిన యూనిఫాం చూపించాను

"అయితే అవి అన్నీ మన ధైర్యసాహసాలను నిజంగా ప్రతిబింబిస్తాయా! పరిస్థితులు కలిసి వచ్చాయ్...అవతలివాడుచచ్చాడు. మనకి పేరొచ్చింది. మనలో ఎవరు చెస్ బాగా ఆడగలరో తెలిసిపోయింది. డెఫినిట్‌లీ నువ్వే...ఐ యాక్సెప్ట్ ఇట్...ధైర్యంలో నా తర్వాతే నువ్వు..." కవ్విస్తూ అన్నాను.

"నువ్వు ఎక్కువ త్రాగావు చెస్ ఆడుకుందామని రమ్మని..."

"యూ కవార్డ్...ఇన్‌ఫేంటరీనుంచి సివిలుకు వచ్చేసరికి ని ధైర్యం అంతా ఇగిరిపోయిందా! యూ స్పైన్‌లెస్ స్పైడర్..."

తాగిన మైకంలో మాటాడుతున్నట్టుగా మాట్లాడాను నా ప్లాను ఏమిటో నాకు తెలుసు. సత్‌పది మొహం కోపంతో కందిపోయింది. నాకు కావలసింది అదే.

"యూ...సరే...ఐ యాక్సెప్ట్ యువర్ ఛాలెంజి...ఏం చెయ్యమంటావు...అర్ధరాత్రి అడవిలోకి అన్ ఆర్మ్‌డ్‌గా వెళ్ళిరానా? ఈ చలిలో కారులేకుండా గౌహతీకి నడిచి వెళ్ళనా? లేక ఈ రైఫిలుతో..." త్రాగిన ప్రభావం సత్‌పదిలో కనిపిస్తోంది.

"ఏమీ వద్దు. దీంట్లో ది మోస్ట్ డెడ్‌లీ స్నేకు ఉంది. దానిలో రెండు కన్నాలున్నాయి. సరిగ్గా మన చేతులు సరిపోయేటంత. ఒకే ఒక సెకను చెయ్యి లోపల పెట్టి తీసివేయాలి" అన్నాను పెట్టె చూపిస్తూ.


సత్‌పది మొహం పాలిపోయింది.

"నువ్వు ప్రొఫెషనల్‌వి...పాముల్ని పెంచుతున్నావ్. దిసీస్ నాట్ ఫెయిర్" అన్నాడు.

"సరే అయితే! ఒక అన్ ప్రొఫెషనల్‌తో పోటీ చెయ్యగలవా?"

సత్‌పది ముఖం వికసించింది. "సరే" అన్నాడు.

పోలికలు –రామకృష్ణ



"రాజూ!" అని పిలిచాను వెంకట్రాజును. వచ్చాడు. సత్‌పది త్రాగిన మైకం వల్లనో మరి వెంకట్రాజులో వచ్చిన మార్పువల్లనో గుర్తుపట్ట లేదు అతన్ని.

"ఇదిగో ఆ అన్ ప్రొఫషనల్! అర్ యూ రెడీ..."

"యా..." అన్నాడు సత్‌పది.

అందరమూ ఆ పెట్టె దగ్గరకు నడిచాము... లోపల ఆకలితో కింగ్ కోబ్రా అలజడి చేస్తోంది. నిన్న వేసే ఆహారం వెయ్యలేదు కూడా!

"వన్... టూ... త్రీ..." అనడంతో వెంకట్రాజు, సత్‌పది ఇద్దరూ తమ పిడికిళ్ళను పెట్టెకున్న కన్నంలోకి దూర్చారు. ఒకటే క్షణం!

"అబ్బా" అంటూ సత్‌పది పడిపోయాడు. స్పృహతప్పింది.

* * *

గౌహతీ జనరల్ హాస్పిటలులో సత్‌పదకి తెలివి వచ్చింది. ప్రాణం ప్రమాదం లేదన్నారు డాక్టర్లు. తానే బుద్ధిపూర్వకంగా పాము పెట్టెలో చెయ్యి పెట్టినట్టు చెప్పాడు సత్‌పది. పోలీసు ఇన స్పెక్టరు స్టేటుమెంటు రాసుకుని వెళ్ళిపోయాడు.

* * *

కింగ్ కోబ్రా చచ్చిన ఎరను తినదు. ఆకలిగా వున్న కోబ్రాకు ప్రాణంతో, ప్రాణం ఇచ్చినవేడితో వున్న ఎరే కావాలి. పెట్టెలో చేయి పెట్టేముందు, వెంకట్రాజు చెయ్యి అమిత చల్లగా వుందని అది ఫ్రిజిడైర్‌లో తయారయిన మంచుముక్కల ప్రభావమని, సత్‌పదకి తెలియదు. తాత్కాలికంగా జీవం అంటె వేడి కోల్పోయిన వెంకట్రాజు చేతిని పాము తాకలేదు.

వెంకట్రాజును గౌహతి స్టేషనులో రైలెక్కించాను కలకత్తా వెళ్ళి మద్రాసు మెయిలో గుంటూరువరకు వెళ్ళి, ఆ తర్వాత నంద్యాలమీదుగా కర్నూలు వెడతాడు. మళ్ళీ వ్యాపారం పెట్టుకుంటాడు

"సత్‌పదని చూసి వచ్చావా?" హాస్పిటలులో అడిగాను నేను.

"వాడినేకాదు...మందస్మితనుకూడా. ఏడుస్తోంది.

పచ్చటి వాడి శరీరం నల్లగా కమిలిపోయి అసహ్యంగా తయారయింది. జుట్టు పూర్తిగా తెల్లబడింది. ఒక కన్ను పూర్తిగా కనబడదు"

కసితీరిన తృప్తి వుంది వెంకట్రాజులో. "నీలాంటి గొంగళిపురుగును పెళ్ళాడటం నాదే నేరం" అన్నమాటలు గుర్తుకొచ్చివుంటుంది వెంకట్రాజుకి.

"విషం పూర్తిగాలేదు. పెట్టెలో పెట్టేముందు ఎక్కువైన విషం తీయించేసాను" తప్పు క్షమించమన్నట్టు చూశాను.

"ఇదే జరగాల్సి వుంది..." రైలు నెమ్మదిగా కదిలింది. లోపలికి వెళ్ళాడు వెంకట్రాజు.

రైలు కలకత్తావేపు దూసుకుపోతోంది. ✱


డా॥ పి. వి. కె. రావు / B.A.
వైద్యవిద్వాన్ వైద్యాచార్య, సెక్స్ స్పెషలిస్టు
వివాహము వాయిదా వేయ నవసరములేదు



హస్తప్రయోగం, నరముల బలహీనత శీఘ్రస్కలనములకు ఆయుర్వేద చికిత్స
పోస్టు ద్వారా చికిత్స కలదు
రావూస్ క్లినిక్
టి.వి. రోడ్, తెనాలి
ఫోన్స్: 8700. 4010

Suvarna Agencies Vijayawada



